**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11-05-2018.**

## అనారోగ్యం కారణంగా చనిపోయిన మహిళా హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిచిన పోలీస్ కమీషనర్

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా తమ విన్నపములను పై అధికారులకు విన్నవించగా వెంటనే నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారు సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో విజయవాడ వివిద పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిహించి, చివరిగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని సెంట్రల్ కంప్లైంట్ సెల్ (సి.సి.సి)లో విదులు నిర్వహిస్తూ అనారోగ్యం కారణంగా ది.16.10.2017వ తేది మృతి చెందిన పేరుపోగు ఎస్తేరు రాణి (డబ్ల్యూ.హెచ్.జి-639) తల్లి గారైన శ్రీమతి సి.దీనమ్మకు రూ.3,94,100/- నగదు కలిగిన చెక్కును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, హోంగార్డు కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ శ్రీమతి ఆర్.సిరీషా తదితరులు పాల్గొన్నారు.

-- xx --